News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక : 41 | ఖమ్మం | బుధవారం,మార్చి 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## భూమిని తాకిన పవర్‌ఫుల్ సోలార్ తుపాను.. నిలిచిపోయిన నెట్‌వర్క్?



సీకే న్యూస్ హైదరాబాద్ : సూర్యుని నుంచి ఉద్భవించిన అత్యంత శక్తివంతమైన సౌర తుఫాన్ ఆదివారం (26/03/24) భూమిని తాకింది. గత ఆరు సంవత్సరాల్లో ఇది అతిపెద్ద సౌర తుఫాన్ అని, దీని వల్ల భూ అయస్కాంత క్షేత్రానికి భంగం కలిగిందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కొలరాడోలోని బౌల్డర్‌లో NOAA'కు చెందిన స్పేస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. అయితే.. దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ సంస్థ తెలిపింది. తుఫాను చుట్టూ పరిస్థితులు బలహీనంగా ఉన్నప్పటికీ..

వివరాలు 2లో..

## జనసేన పార్టీ కోసం రూ.10 కోట్లు విరాళంగా ఇచ్చిన పవన్ కల్యాణ్

- సొంత పార్టీకి భారీ విరాళం అందించిన జనసేనాని
- విరాళం చెక్కులను జనసేన కోశాధికారి ఏవీ రత్నంకు అందించిన పవన్
- ఈ డబ్బు ఎన్నికల ప్రచార ఖర్చులకు ఉపయోగపడుతుందని వెల్లడి

వివరాలు 2లో..



# తీహార్ జైలుకు కవిత

## 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

- కవితకు రిమాండ్ విధించిన కోర్టు.. తీహార్ జైలుకు తరలించాలని ఆదేశం
- బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ కోర్టు
- కవితకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు
- ఏప్రిల్ 9వ తేదీ వరకు రిమాండ్



సీకే న్యూస్ హైదరాబాద్ : లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు. ఏప్రిల్ 9వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో కవితను జైలుకు తరలించనున్నారు. అరెస్ట్ తర్వాత ఇప్పటి వరకు కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. దీంతో ఢిల్లీలో ఈడీ ఆఫీసులోనే ఉన్నారు. ఈడీ కస్టడీ ముగియటంతో.. 2024 మార్చి 26వ తేదీ ఉదయం ఆమెను కోర్టులో హాజరుపరిచారు అధికారులు. ఈడీ కస్టడీ నుంచి జ్యూడియషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కల్వకుంట్ల కవితను తీహార్ జైలుకు తరలించనున్నారు అధికారులు. అంతకుముందు కోర్టులో కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ వేశారు. తన కొడుకుకి పరీక్షలు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 16 వరకు కవిత కొడుకుకు ఎగ్జామ్స్ ఉన్నాయని..అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ అభ్యర్థనను తిరస్కరించింది కోర్టు. కవిత బెయిల్ పిటిషన్ పై రిప్లై ఇచ్చేందుకు టైం కావాలని కోరింది ఈడీ. రెండు వర్గాల వాదనలు విన్న కోర్టు.. కవితకు రిమాండ్ విధించింది. కవిత బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1వ తేదీన రెగ్యులర్ వాదనలు జరగనున్నాయి.

### బెయిల్ ఇవ్వండి

కవిత తరఫున న్యాయవాది విక్రమ చౌదరి వాదనలు వినిపిస్తూ.. కవిత చిన్న కుమారుడికి 11వ తరగతి పరీక్షలు ఉన్నాయని, ఈ సమయంలో ఆమె తన కుమారుడితో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కవిత జైలులో ఉంటే ఆ ప్రభావం ఆమె కుమారుడి భవిష్యత్తుపై పడే అవకాశం ఉందని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. అందుకే ఆమెకు ఏప్రిల్ 16 వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో సాధారణ బెయిల్ పిటిషన్ విచారణకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. మధ్యంతర బెయిల్‌తోపాటే ఈ నెల 30న బెయిల్ పిటిషన్‌పై వాదనలకు అవకాశం ఇవ్వాలని విన్నవించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి.. మధ్యాహ్నం 2 గంటలకు తీర్పును రిజర్వ్ చేశారు. సుమారు గంటన్నర తర్వాత తీర్పును వెలువరిస్తూ.. కవితకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9న ఉదయం 11 గంటలకు ఆమెను కోర్టులో హాజరు పరచాలని ఆదేశించారు. మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1న వాదనలు వింటామన్నారు. అయితే

వివరాలు 2లో..

### కడిగిన ముత్యంలా బయటికి వస్తా:కవిత

కోర్టు హాల్లోకి వెళ్లే సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. "ఇదో రాజకీయ కుట్ర. ఎన్నికల్లో లబ్ధి కోసం జరిగే కుట్ర. ఇది మనీలాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఒక నిందితుడు బీజేపీలో చేరాడు. మరో నిందితుడికి బీజేపీ కూటమి టికెట్ ఇస్తోంది. మూడో నిందితుడు ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.50 కోట్లు ఇచ్చాడు. ఇది ముమ్మాటికీ కేసుల పేరుతో లొంగదీసుకునేందుకు జరిగే కుట్ర. తాత్కాలికంగా నన్ను జైలులో పెట్టొచ్చు. కానీ, నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కడిగిన ముత్యంలా బయటికి వస్తా" అని కవిత అన్నారు. కోర్టు లోపలికి వెళ్లేటప్పుడు, తిరిగి బయటికి వచ్చేటప్పుడు 'జై తెలంగాణ.. జై జై తెలంగాణ..' అంటూ నినాదాలు చేశారు.

రేవంత్ రెడ్డి, ఇక్కడ భయపడేవాళ్లు లేరు...

## వెంట్రుక కూడా పీకలేవ్

- కిషన్ రెడ్డి కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా
- కుర్కురేలు పంచడం, లిఫ్టులు ప్రారంభించడం తప్ప కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శ
- లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని వ్యాఖ్య

వివరాలు 2లో..



ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై తొలిసారి

## స్పందించిన ఎర్రబెల్లి



- ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదన్న మాజీ మంత్రి
- అరెస్ట్ అయిన ప్రణీత్‌రావుతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ
- పార్టీ మారాలంటూ తనపై ఒత్తిడి ఉందని వ్యాఖ్యలు
- రాజకీయ కుట్రలో భాగంగానే ఆరోపణలన్న ఎర్రబెల్లి

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి... ఐదుగురు చైనా జాతీయుల మృతి

- ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్ లో ఉగ్ర ఘాతుకం
- ఇస్లామాబాద్ నుంచి దసు వెళుతున్న చైనా ఇంజినీర్లు
- పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో చైనా కాన్వాయ్ ను ఢీకొట్టిన వైనం
- ఆరుగురి మృతి... మృతుల్లో ఒకరు పాకిస్థానీ డ్రైవర్



సీకే న్యూస్ హైదరాబాద్ :పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్ లో చోటు చేసుకున్న ఈ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరణించినవారిలో ఐదుగు రు చైనా జాతీయులు ఉన్నారు. ఇస్లామాబాద్ నుంచి దసు ప్రాంతంలోని తమ క్యాంపునకు చైనా ఇంజినీర్ల బృందం వెళుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్ లోని బిషమ్ తెహ్సిల్ వద్ద చైనా ఇంజినీర్ల

వివరాలు 2లో..

# కవిత.. తెలంగాణ పరువు తీసింది



సీకే న్యూస్ హైదరాబాద్ : లిక్కర్ స్కాంలో కవిత అరెస్టుకు.. తెలంగాణ సెంటిమెంట్ కు సంబంధం లేదన్నారు కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఢిల్లీలో కేజ్రీవాల్ తో కవిత చర్చలు జరపలేదా అని ప్రశ్నించారు. కవిత రాష్ట్ర పరువు తీశారని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ..కవిత అరెస్టుకు.. బీజేపీ

వివరాలు 2లో..

## దయచేసి ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు

- సీఏఏకి అనుకూలంగా ఓటేసింది వైసీపీ ఎంపీలేనన్న నారా లోకేశ్
- ఇప్పుడు టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- సీఏఏ వస్తే మైనారిటీలు దేశం విడిచి వెళ్లాలనేది ఒక ఫేక్ న్యూస్ అని వెల్లడి

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... నాడు సీఏఏకి అనుకూలంగా సంపూర్ణ మద్దతు పలికింది జగన్ పార్టీ ఎంపీలేనని

## తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తాం



- తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందని వెల్లడి
- కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్న సీఎం
- లోక్ సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి

సీకే న్యూస్ హైదరాబాద్ : తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేదా 7వ తేదీన కాంగ్రెస్ జాతీయస్థాయి సభ ఉంటుందన్నారు. కర్ణాటక, తెలంగాణ

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు లేరు...

# వెంట్రుక కూడా పీకలేవ్

"రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు... వెంట్రుక కూడా పీకలేవ్" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సికింద్రాబాద్ లోక్ సభ పరిధి ముఖ్య నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... ఈ అయిదేళ్ల కాలంలో కిషన్ రెడ్డి ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని... కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి కాలేరు వెంకటేశ్‌ను ప్రజలు గెలిపించారన్నారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచి.. కిస్మత్ బాగుండి కేంద్రమంత్రి అయ్యారన్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి చేసిన గొప్ప పనులు మూడంటే మూడు చేశారని విమర్శించారు. కరోనా వస్తే చాలామంది అన్నదానాలు చేశారని, అంబులెన్స్ లు ఇచ్చారనీ, కిషన్ రెడ్డి మాత్రం కుర్‌కురేలు పంచారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, కిషన్ రెడ్డి సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌లో రెండు లిఫ్ట్‌లు ప్రారంభించారని, నాంపల్లిలో సింటెక్స్ ట్యాంకులు ప్రారంభించారని ఎద్దేవా చేశారు. మూసీకి వరద వస్తే కిషన్ రెడ్డి రూపాయి తేలేదని విమర్శించారు. కనీసం అంబర్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తి కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ఇటీవల బైరామల్‌గూడలో ప్రారంభించిన ఫ్లైఓవర్ మనం కట్టించిందే అని చెప్పారు. కిషన్ రెడ్డికి ఓటేయాలని ఎవరైనా చెబితే అంబర్‌పేట ఫ్లైఓవర్ చూసి రమ్మనాలని సూచించారు. కిషన్ రెడ్డి ఇష్టంవచ్చినట్లు నోరు పారేసుకోవద్దని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఏవైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ పదేళ్లు దేశానికి మోదీ ఏం చేశారని చెప్పడానికి కిషన్ రెడ్డి వద్ద ఏమీ లేదన్నారు.

బీజేపీలోకి జంప్ అవడం ఖాయం..

రేవంత్ రెడ్డీ, ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరు.. వెంట్రుక కూడా పీకలేవని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి తన ముఠాతో బీజేపీలోకి జంప్ అవడం ఖాయమని... ఇది రాసిపెట్టుకోవచ్చునని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి 40 లోక్ సభ స్థానాలు దాటే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. తాను మాట్లాడే ప్రతి మాటకు రేవంత్ రెడ్డి స్పందిస్తుంటాడని... కానీ బీజేపీలోకి వెళతావనే తన ఆరోపణకు మాత్రం స్పందించడం లేదన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుబంధు ఇవ్వడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ లీక్‌లు ఇస్తున్నాడు... ఏదైనా జరిగితే విచారణ చెయ్... తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకో... ఇక్కడ భయపడేవాళ్లు ఎవరూ లేరని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికలకు డబ్బుల కోసం రైస్ మిల్లర్లను, బిల్డర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అందరినీ బెదిరిస్తూ ఢిల్లీకి రూ.2,500 కోట్లు జమ చేసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

# తీహార్ జైలుకు కవిత

- మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ 9న ఉగాది కావడంతో ఆరోజు కూడా కేసు విచారణ మరోసారి వాయిదా పడే అవకాశం ఉంది. దాంతో మరో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**కుటుంబ సభ్యులతో గంటసేపు..**

కవిత కేసులో తీర్పును న్యాయమూర్తి రిజర్వ్ చేయగానే ఆమె తరఫున న్యాయవాది కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి అనుమతి కోరారు. దీంతో.. ఎవరెవరు కలుస్తారు? వాళ్లిప్పుడు అందుబాటులో ఉన్నారా? అని న్యాయమూర్తి అడిగారు. అందరూ అందుబాటులోనే ఉన్నారని చెప్పగా.. కోర్టు హాల్లోనే కలవాలని, దీనికోసం పిటిషన్ ఫైల్ చేయాలని సూచించారు. ఆ నిబంధనల మేరకే పిటిషన్ దాఖలు చేసిన తర్వాత.. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కవితను కలిశారు. పిటిషన్‌లో పేర్కొన్న పేర్ల ప్రకారం ఒకరి తర్వాత ఒకరిని లోపలికి అనుమతించారు. కవిత భర్త అనిల్, తోటికోడలు ననిత, రాజశేఖర్‌తోపాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, వ్యక్తిగత సహాయకుడు శరత్ తదితరులు కవితను కలిసిన వారిలో ఉన్నారు.

**కేంద్రం తీరు విచారకరం: వద్దిరాజు**

ఎమ్మెల్సీ కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించిందని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కవితకు సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. ఇది విచారకరం.. దురదృష్టకరమని అన్నారు.

రౌస్ అవెన్యూ కోర్టు ముందు రవిచంద్ర మీడియాతో మాట్లాడారు. ఉద్యమాలు, నిర్బంధాలు, కోర్టులు.. ఇవన్నీ కేసీఆర్ కుటుంబానికి కొత్తేమీ కాదన్నారు. బీఆర్ఎస్ 20 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని చెప్పారు. లోకసభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు.

## భూమిని తాకిన పవర్‌ఫుల్ సోలార్ తుపాను.. నిలిచిపోయిన నెట్‌వర్క్?

- మొదటి పేజి తరువాయి

స్టార్మ్ వాచ్ యాక్టివ్‌గానే ఉందని వెల్లడించింది.

**సౌర తుఫాన్ ప్రభావం**

ఈ సౌర తుఫాన్ భూమిని తాకినప్పుడు.. ఇది ఉపగ్రహాలల్లోని ఎలక్ట్రానిక్స్‌కు నష్టం కలిగిస్తుంది. తద్వారా.. భూమిపై రేడియో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలుగుతుంది. %ఖూ% సిగ్నల్స్, పవర్ గ్రిడ్‌లను ప్రభావితం చేయవచ్చు. వోల్టేజ్ అంతరాయాలు సంభవించే అవకాశం కూడా ఉంది. అంతరిక్ష వాతావరణ సూచకులు మాట్లాడుతూ.. ఈ తుఫాన్ అధిక-ఫ్రీక్వెన్సీ రేడియో ప్రసారాలకు సైతం అంతరాయం కలిగిస్తుందని అంటున్నారు. ఇటువంటి సౌర తుఫాన్, సౌర కార్యకలాపాలను గుర్తించేందుకు గాను.. సౌర భౌతిక శాస్త్రవేత్తలు అధిక శక్తితో కూడిన కంప్యూటర్లను ఉపయోగిస్తారు. అయితే.. ఈ తుఫాను నిర్మాణం, దిశను కచ్చితంగా అంచనా వేయలేం.

ఇదిలావుండగా.. ప్రతి 11 సంవత్సరాలకు ఒకసారి సూర్యుని అయస్కాంత క్షేత్రం పల్టీలు కొడుతుంది. అంటే.. దాని ఉత్తర, దక్షిణ ధృవాల స్థానాలు మారుతుంటాయి. ఈ చక్రంలో.. సౌర కార్యాచరణ మారుతుంది. సూర్యుడి గురుత్వాకర్షణ శక్తిలో తీవ్ర ప్రభావం ఏర్పడుతుంది. ఫలితంగా బ్లాక్ స్పాట్స్ ఏర్పడుతుంటాయి. ఆ బ్లాక్ స్పాట్స్ నుంచి భారీ పేలుళ్లు సంభవించినప్పుడు.. సౌర జ్వాలలు ఎగిసిపడి, ఇలా భూమి వైపు వస్తుంటాయి. ప్రస్తుతం సూర్యుడి సోలార్ సైకిల్ పీక్ స్టేజ్‌కి చేరుకుందని, అందుకే భారీఎత్తున పేలుళ్లు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. గతేడాది ఏడు పేలుళ్లు సంభవించగా.. ఈ మూడు నెలల్లోనే ఏడు పేలుళ్లు సంభవించాయని తెలిపారు.

1859 నాటి భూ అయస్కాంత తుఫాను.. ఇప్పటివరకు నమోదు చేయబడిన అతిపెద్ద సౌర తుఫాన్‌గా నిలిచింది. దీనిని కారింగ్టన్ స్టార్మ్ అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో ఈ తుఫాన్ కారణంగా.. ప్రపంచవ్యాప్తంగా టెలిగ్రాఫ్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అరోరా చాలా ప్రకాశవంతంగా, శక్తివంతమైనది ఏర్పడింది. ఆ తర్వాత 2011 ఫిబ్రవరిలో తాకిన సౌర తుఫాన్.. కొద్దిసేపటి వరకు జీపీఎస్ సంకేతాలకు అంతరాయం కలిగించింది.

# అబ్బా... బీజేపీ కోరితేనే తాను పొత్తుకు ఒప్పుకున్నాడట

టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో నిన్న ముస్లింలతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరం... మనమేమీ వెళ్లలేదు, వాళ్లే వచ్చారు కాబట్టి ఈ పొత్తు పెట్టుకున్నాం అని వివరించారు. దీనిపై ఏపీ మంత్రి రోజా విమర్శనాస్త్రాలు సంధించారు.

"అబ్బా... బీజేపీ కోరితేనే తాను పొత్తుకు ఒప్పుకున్నాడట. కుప్పంలో మైనారిటీ నాయకులతో జరిగిన మీటింగ్ లో చంద్రబాబు ఈ విధంగా సెలవిచ్చారు. నిజానికి బీజేపీతో పొత్తు కోసం దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ తో కలిసి ఢిల్లీలో పడిగాపులు కాసింది అందరికీ తెలుసు. ఈ రోజు సారు నాలిక మడతపెట్టారు. వినేవారు ఉంటే ఎన్ని కథలైనా అల్లుతాడు" అంటూ రోజా ఎద్దేవా చేశారు.

అంతేకాదు, చంద్రబాబు వ్యాఖ్యల వీడియోను కూడా ఆమె పంచుకున్నారు.

# జనసేన పార్టీ కోసం రూ.10 కోట్లు విరాళంగా ఇచ్చిన పవన్ కల్యాణ్

జనసేనాని పవన్ కల్యాణ్ సొంత పార్టీకి భారీ విరాళం అందించారు. జనసేన పార్టీ కోసం తన సొంత డబ్బు రూ.10 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు విరాళం చెక్కులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు సమక్షంలో పార్టీ కోశాధికారి ఏవీ రత్నంకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, నాడు స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించడానికి మోతీలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్యమానికి విరాళంగా ఇచ్చారని ప్రస్తావించారు. ఆ రోజుల్లో తమ సొంత డబ్బు వెచ్చించిన తీరు గొప్పది అని కొనియాడారు.

"ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్తును సుందరంగా తీర్చిదిద్దడం కోసం జనసేన పార్టీ సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నా వంతుగా ఇప్పుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.10 కోట్లు అందజేస్తున్నాను. ఈ నగదు పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. జనసేన పార్టీ కోసం ఓ సగటు కూలీ తన చిన్నపాటి సంపాదనలో రూ.100 పక్కనబెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతున్నారు. ఓ బేల్దారీ మేస్త్రి రూ. లక్ష విరాళం అందించారు. ఏంతోపాటే, పింఛను డబ్బులో కొంత మొత్తాన్ని పార్టీకి తమ వంతుగా పంపుతున్న సగటు మనుషులెందరో ఉన్నారు. వారంతా ఎన్నో ఆశలతో, ఆశయాలతో నిర్మించిన పార్టీ కోసం తమ వంతు సాయం అందిస్తున్నారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని, ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా వద్ద ఉన్న డబ్బును పార్టీ కోసం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల వేళ ఈ డబ్బు పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను" అని తెలిపారు.

## అనకాపల్లి ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి

మాత్రం పెండింగ్ లో పెట్టింది. బూడి ముత్యాల నాయుడు వెలమ సామాజిక వర్గానికి చెందిన నేత. ప్రస్తుతం ఈయన మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

మాడుగుల నుంచి ఈ సారి ముత్యాల నాయుడు కుమార్తె అనురాధకు సీఎం జగన్ అవకాశం ఇచ్చారు. ఎంపీగా ప్రమోషన్ ఇచ్చారు. ప్రస్తుతం అనకాపల్లి ఎంపీగా వైసీపీ నేత సత్యవతి కొనసాగుతున్నారు. అయితే మరోసారి ఆమెను అనకాపల్లి ఎంపీగా పోటీ చేయించేందుకు వైసీపీ అధిష్టానం ఆసక్తి చూపించలేదు.

మరోవైపు అనకాపల్లి ఎంపీ సీటుకు ఎన్డీయే కూటమి తరుఫున సీఎం రమేష్ పోటీ చేస్తున్నారు. బీజేపీ తరుఫున సీఎం రమేష్ బరిలో నిలవనున్నారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మాడుగుల నుంచి పోటీ చేసిన ముత్యాలనాయుడు 16 వేల 392 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2022లో జగన్ కేబినెట్ లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి... ఐదుగురు చైనా జాతీయుల మృతి

- మొదటి పేజి తరువాయి

కాన్వాయ్ వెళుతుండగా, ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఐదుగురు చైనా ఇంజినీర్లు, వారి వాహనం డ్రైవర్ గా ఉన్న ఓ పాకిస్థానీ జాతీయుడు మరణించినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, పేలుడు ధాటికి చైనా ఇంజినీర్ల వాహనం రోడ్డు పై నుంచి పక్కనే ఉన్న ఓ గోతిలోకి ఎగిరిపడిందని, అనంతరం మంటల్లో చిక్కుకుందని పోలీసులు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్థాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చైనా పౌరులు మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వ్యతిరేక శక్తులు ఎన్నటికీ పాకిస్థాన్-చైనా స్నేహాన్ని దెబ్బతీయలేవని జర్దారీ ఉద్ఘాటించారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన చేయలేదు.

## దయచేసి ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు

- మొదటి పేజి తరువాయి

అన్నారు. ఇప్పుడు టీడీపీపై వారే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "ఇప్పుడు నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి పోటీ చేస్తున్నారు. జగన్ కేసులన్నింటిలో ఆయన ఏ2. ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, సీఏఏకి మేం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం అని చెప్పాడు. సీఏఏ గురించి వారికి ఆనాడు తెలియదా? ఆ చట్టం గురించి సందేహాలు ఉంటే ఎందుకు అనుకూలంగా ఓటేశారు? ఇప్పుడెందుకు దుష్ప్రచారం చేస్తున్నారు? సీఏఏ వల్ల మైనారిటీ సోదరులు భారతదేశం వదిలి వెళ్లిపోవాల్సి వస్తుందని ఎవరు చెప్పారు? ఏ పేపర్ చెప్పింది? సాక్షి పేపర్ చదివితే ఆరోగ్యానికే హానికరం. సాక్షి టీవీ చూస్తే మనకు గుండెపోటు కూడా వస్తుంది... దయచేసి ఆ రెండింటి జోలికి వెళ్లొద్దు. సీఏఏ గురించి దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. మైనారిటీలు దేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందనేది ఒక ఫేక్ న్యూస్. మోదీ చెప్పలేదు, చంద్రబాబు చెప్పలేదు, పవనన్న చెప్పలేదు. ఈ విషయంలో కూటమి పెద్దలతో సరైన వేదికపై హామీ ఇప్పించే బాధ్యత నాది" అని నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై తొలిసారి స్పందించిన ఎర్రబెల్లి

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై వస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుతో తనకు పరిచయమే లేదని పేర్కొన్నారు. అయితే, ఆయన బంధువులు మాత్రం తమ ఊళ్లోనే ఉన్నారన్న విషయం మాత్రం తనకు తెలిసిందన్నారు. అసలు ఈ కేసులోకి తనను ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రబెల్లితో తనకు సంబంధం లేదని విచారణలో స్వయంగా ప్రణీత్‌రావే చెప్పారని గుర్తు చేశారు. పార్టీ మారాలంటూ తనపై ఒత్తిడి ఉందని, రాజకీయ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా, ఒత్తిడి తీసుకొచ్చినా పార్టీ మారేది లేదని తేల్చి చెప్పారు. తనపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్న శరణ్ చౌదరిపై బంజారాహి ల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నాయని దయాకర్‌రావు తెలిపారు.

## కవిత.. తెలంగాణ పరువు తీసింది

- మొదటి పేజి తరువాయి

సంబంధం లేదని చెప్పారు. కవిత అరెస్ట్ అక్రమం అనడం సరికాదన్నారు. లిక్కర్ కేసుతో కవితకు సంబంధం లేదని బీఆర్ఎస్ అంటోందని.. దీనిపై కేసీఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అబద్దాలతోనే రాజకీయం చేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు అన్ని రకాల మాఫియా చేశారని.. రాష్ట్రంలో మాఫియా పాలన కొనసాగిందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ఆధారాలు ఉన్నాయన్నారు కిషన్ రెడ్డి. మా నేతల ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కఠినంగా వ్యవహరించాలని.. దీనిపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు కిషన్ రెడ్డి.

## తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తాం

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో విజయాల స్ఫూర్తితో జాతీయస్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు. తుక్కుగూడ సభలోనే జాతీయస్థాయి గ్యారెంటీలపై ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 స్థానాలు గెలుచుకోవాలని వ్యాఖ్యానించారు. మన 100 రోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండమని చెప్పారు. స్థానిక నేతల నుంచి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఎంపీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలకు ఒకదానితో మరొకదానికి సంబంధం ఉందన్నారు. ప్రధాని మోదీ తన పదేళ్ల కాలంలో తెలంగాణకు ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గుజరాత్‌కు బుల్లెట్ రైలు తీసుకువెళ్తున్న మోదీ వికారాబాద్‌కు కనీసం ఎంఎంటీఎస్ కూడా తీసుకు రాలేదని విమర్శించారు. సబర్మతి రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసిన మోదీ.. మూసీ రివర్ ఫ్రంట్‌కు మాత్రం నిధులివ్వలేదన్నారు. అసలు ఏం చూసి మోదీకి ఓటు వేయాలి? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# కనీస వేతనాలు జీవోను సవరించాలి.-సిఐటియు డిమాండ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26, షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ కనీస వేతనాలు జీవోల్లో పెట్రోల్ బంకులు సినిమా హాలు షాపింగ్ మాల్స్ వర్కర్లకు వర్తించే జీవో ఆర్ టి నెంబర్ 26,53,54,57 జి ఓ లకు ప్రాథమిక నోటిఫికేషన్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఈ జీవో లలో ప్రకటించిన కనీస వేతనాలు వాస్తవాలకు విరుద్ధంగా కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని ఈ జీవోను సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవాలను సవరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నుండి రాష్ట్ర కార్మిక శాఖ అధికారులకు వ్యక్తిగత దరఖాస్తులు పెట్టించే కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల కార్మికులు కలుసుకొని ప్రచారం నిర్వహించడంతో పాటు దరఖాస్తులు పెట్టించే విధంగా కార్మికులతో సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడారు గత 12 సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోల సవరణ జరగలేదని దీనివల్ల రెండుసార్లు వేతనాల పెరుగుదలను కార్మికుల నష్టపోయారని సిఐటియు పేర్కొన్నది తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుసార్లు పిఆర్సి ని ప్రకటించిన ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కనీస వేతనాలు జీవోలను సవరించ లేదని సిఐటియు విమర్శించింది రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నోటిఫికేషన్ లో అన్ స్కిల్డ్ కార్మికులకు 12932 వేతనాన్ని నిర్ణయించడం చాలా అన్యాయమని సిఐటియు పేర్కొన్నది పాత జీవోలోని మూల వేత్తనానికి డి ఎ పాయింట్లు 1768ను కలిపి వేతనాన్ని ప్రతి పాదించారని ఇలా ప్రతి పాదించటం కనీస వేతన చట్టానికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది గత బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో కనీస వేతనాలు జీవోల సవరణ కోసం అనేక పోరాటాలు నిర్వహించామని నాటి ప్రభుత్వం పోరాటాలను పెడచెవిన పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్ట ప్రకారం కనీస వేతనాలను సవరిస్తారని మెరుగైన వేతనాలు వస్తాయని కార్మికుల ఆశించారని సిఐటియు తెలిపింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయిందన్న తీరుగా కనీస వేతనాలు జీవాలను నోటిఫికేషన్ ఇచ్చారని సిఐటియు విమర్శించింది గడిచిన 12 సంవత్సరాల కాలంలో ద్రవయోల్బణం సగటున 6.4% ఉందని నిత్యవసర సరుకుల ధరలు 200 శాతం నుండి 300% వరకు పెరిగాయని సిఐటియు గుర్తుచేసింది కనీస వేతనాలు చట్టం 1948 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం మరియు 1992 సుప్రీంకోర్టు తీర్పుల కు విరుద్ధంగా కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదించిందని ఈ ప్రతిపాదనలో తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలు నిర్ణయానికి డాక్టర్ అక్ట్రయిడ్ ఫార్ములాను అనుసరించి కుటుంబం యూనిట్ గా నిత్యావసర సరుకుల ధరలు విద్యా ,వైద్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు ప్రస్తుత ధరలను పరిగణలోకి తీసుకుంటే కార్మికులకు కనీస వేతనం 28 223 రూపాయలు ఉండాలని అదేవిధంగా విడిపి రేటు 16 రూపాయలు ఉండాలని సిఐటియు డిమాండ్ చేసింది కేటగిరీల మధ్య వ్యత్యాసం 15 నుండి 20% ఉండాలని సిఐటియు కోరుతుంది ప్రభుత్వ నియమించిన కమిటీలు ధరల పెరుగుదల ప్రజలకు కార్మికుల కొనుగోలు శక్తి అన్నింటినీ పరిగణలోకి తీసుకొని న్యాయబద్ధంగా షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాలను సవరించాలని సిఐటియు డిమాండ్ చేసింది కనీస వేతనాలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ లకు కార్మికుల నుండి సవరణలను ప్రతిపాదించడం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది కార్మికుల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ల కు సవరణలు చేసి కనీస వేతనాలు న్యాయబద్ధంగా నిర్ణయించి ఫైనల్ నోటిఫికేషన్లు జారీ చేయాలని లేని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి నకిరేకంటి నాగరాజు శ్యామల అజయ్ కుమార్ రాయల రాములు పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్ దుర్గ శ్రీనివాస్ రావు సినిమా హాల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము శ్రీను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు.

- చర్ల మండలంలోని ప్రతి గ్రామంలోఉపాధి హామీపై అవగాహన సదస్సులు పెట్టాలి.
- ఉపాధి హామీ కూలీలకు ప్రతి వారం పేమెంట్ చేయాలి.
- పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి.
- మీటర్లతో సంబంధం లేకుండా పనికి వచ్చిన ప్రతి కూలికి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలి.
- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,చర్ల మండలంలోని పలు ఉపాధి హామీ పని ప్రదేశాలను ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ చర్ల మండలంలో ఉపాధి హామీ పనులు తూతూ మంత్రంగా కొనసాగిస్తున్నారని అన్నారు ఎక్కువ మందిని ఉపాధి హామీ పనులకు కదిలించడం లేదని అన్నారు చర్ల మండలంలో ఉపాధి హామీ పథకం పై అవగాహన సదస్సులు పెట్టవలసిన అవసరం ఉందని అధికారులను కోరారు కొన్నిచోట్ల ఉపాధి పనిచేస్తున్న కూలీలకు నెలల తరబడి జీతం రావడంలేదని, కరువు పనికి వచ్చేదే బతుకు దెరువు కోసమని కరువు పని చేసే కూలీలకు కూడా వారం వారం బిల్లులు చేయకపోతే వాళ్ళు ఎట్లా బ్రతుకుతారని ప్రభుత్వం పెట్టిన లక్ష్యం ఏ విధంగా నెరవేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వస్తువులు లేవని మంచినీరు సౌకర్యం మెడికల్ కిట్లు పని ప్రదేశంలో టెంట్లు తదితర సదుపాయాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మీటర్లతో సంబంధం లేకుండా జాబ్ కార్డు ఉండి పనికి వచ్చిన ప్రతి ఒక్కరికి రోజుకి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని కోరారు 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు లేనియెడల పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు కొండా రాణి కొంగురాజు పర్వ తాతయ్య కర్రీ అబ్బులు మణెమ్మ పాముల అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే. ఏఐవైఎఫ్. క్రీడోత్సవాలు నిర్వహిస్తుంది.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్.26.భగత్ సింగ్, రాజు గురు,సుకుదేవ్ ల వర్ధంతి సందర్భంగా అరూరు గ్రామంలో వలిగొండ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నేటితో నాలుగు రోజులు అవుతున్నాయి యువకులు ఉత్సాహంగా ముందుకొచ్చి ఆటలో పాల్గొంటున్నారని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూలి అవినీతి, అక్రమాలను పారద్రోలడానికి యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, చెడు వ్యసనాలను దూరం చేసేందుకు,ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు అవసరమని అన్నారు క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా అవసరమని, గ్రామీణ స్థాయి నుండే క్రీడలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించాలన్నారు.ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితమైన సమయంలో, యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఏ ఐ వై ఎఫ్ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మేడి దేవేందర్, నరేష్ పృథ్వీరాజ్ కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీలకు అవకాశం ఇవ్వాలి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి26:రానున్న పార్లమెంటు ఎలక్షన్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు బీసీలకు అవకాశం ఇచ్చినందున బీసీ జనాభా అత్యధికంగా కలిగిన భువనగిరి ప్రాంతంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బిసి వర్గానికి చెందిన యువ నాయకుడు పలు సామాజిక సేవా కార్యక్రమాలతో భువనగిరి పార్లమెంటు పరిధిలో ప్రజలందరి మద్దతుతో పాటు ముఖ్యంగా ఎఐసిసి పెద్దలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాతలు కోమటిరెడ్డి సోదరుల ఆశీస్సులు కలిగిన చల్లా తేజ కి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించినట్లయితే భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశం ఉందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలతోపాటు భువనగిరి ప్రాంత ఓటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు చల్ల తేజ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైనట్లయితే తాను ప్రజలకు చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకపోయే అవకాశం ఉందని పేదలకు మరింతగా న్యాయం జరిగే అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

## అధికారాల కేంద్రీకరణ ను సమీక్షించుకోవాలి.-టి పి టి ఎఫ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల అన్ని రకముల సెలవుల మంజూరు, మండల విద్యాశాఖ అధికారులు నిర్ణయించిన ఆప్షనల్ మరియు లోకల్ సెలవుల నియంత్రణ, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు రెండు రోజుల ముందు సెలవు దరఖాస్తును పే సెంటర్ ప్రధానో ఉపాధ్యాయుల సంతకం చేయించి గూగుల్ షీట్ లో మంజూరి కొరకు పంపాలనే అధికారాల కేంద్రీకరణ చేస్తూ ఇస్తున్న మౌఖిక ఆదేశములను గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు మరియు పి.ఎం.ఆర్.సి అధికారులు సమీక్షించు కోవాలని, గతంలో వికేంద్రీకరించ బడినట్లుగా అధికారాలను కొనసాగించాలని, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి సంబంధిత అధికారులను కోరారు.

టి పి టి ఎఫ్ భద్రాచలం ప్రాంతీయ సమావేశంలో వారు మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను చాలావరకు పే సెంటర్ కు దూరంలో ఉన్నాయని, పాఠశాల నిర్వహణ సమయం అరగంట తేడాతో సుమారు అన్ని పాఠశాలలకు ఒకే విధంగా ఉంటుందని, అటువంటప్పుడు సెలవు చీటీ మీద పే సెంటర్ ప్రధానోపాధ్యాయులతో సంతకం చేయించుకోవడం ఎలా సాధ్యమవుతుందని, ఉపాధ్యాయుల రోజువారి హాజరును నోట్ క్యామ్ ఇప్పటికే నమోదు చేస్తున్నారని, మరొక యాప్ ను వీరిపై రుద్దటం సరికాదని, పి.ఎం.ఆర్.సి కార్యాలయపు పని భారాన్ని పెంచి, మరొకరు ఆ కార్యాలయంలో తిష్ట వేసేందుకు చేస్తున్న చర్యగా వారు తెలిపారు.

ఇప్పటికైనా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు అన్ని రకముల సెలవులు మంజూరు, ఆప్షనల్ మరియు లోకల్ సెలవులను నియంత్రించడం, గూగుల్ షీట్ లో సెలవు మంజూరు చేయించుకోవడం లాంటి విధానాలను సమీక్షించు కోవాలని, ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా బోధనలో నిమగ్నమయ్యేటట్లు చూడాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.కృష్ణ బాబు మండల ప్రధాన బాధ్యులు బి.రవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు కి ఘన స్వాగతం పలికిన ఖమ్మం జిల్లా బిజెపి శ్రేణులు



ఖమ్మం / తల్లాడ మార్చి 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అభ్యర్థిగా శ్రీ తాండ్ర వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని భాజపా అధిష్టానం ప్రటించింది. ఈ నేపథ్యంలో మంగళవారం వినోద్ రావు హైదరాబాదు నుంచి ఖమ్మం చేరుకునే శుభసందర్భంలో ఖమ్మం జిల్లా సరిహద్దుల్లో ఖమ్మం జిల్లా శ్రేణులు వినోద్ రావు కి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా వినోద రావు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హోంశాఖ మాత్యులు అమిత్ షా కి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కి అధిష్టానానికి భారతీయ జనతా పార్టీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు అట్లాగే ఈ ఖమ్మం జిల్లాలో పార్టీని మరింత అభివృద్ధి చేసి గెలుపే లక్ష్యంగా ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచి మోడీ సర్కార్లో 400 సీట్లలో మన ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు గెలుస్తామని వారు వ్యక్తపరిచినారు. దేశవ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని అన్నారు అలాంటి పరిస్థితి మన తెలంగాణలో కూడా మన ఖమ్మం జిల్లా కూడా ఉన్నదని మన ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజలు యువత మహిళలు రైతులు రైతు కూలీలు భాజపాయందు మోడీ యందు బ్రహ్మరథం పడుతున్నారని ఖమ్మం పార్లమెంటులో భాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్ నున్న రవి సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు నాయుడు రాఘవరావు మున్నా మిశ్రా వీరంరాజు తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు గాదె కృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు ఎల్లంకి సుధాకర్ జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమాల యుద్ధభేరి సాంబశివుని 13వ వర్ధంతి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో. ఉద్యమాల యుద్ధభేరి. సాంబశివుడు 13వ వర్ధంతిని.

ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్వర్ణలత కూతురు అల్లుడు అనిల్ నారి మల్లేష్ నారి నరసింహ నారి శ్రీశైలం. నారి బాలకృష్ణ సాయికుమార్ మరియు మండల టిఆర్ఎస్ నాయకులు తుమ్మల వెంకటరెడ్డి. కొమిరెల్లి సంజీవరెడ్డి. పడమటి మమత నరేందర్ రెడ్డి. దేగల పాండు. మాద శంకర్ లావణ్య. దామోదర్ రెడ్డి. పాల్గొని ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులు అర్పించారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల జనార్దన్



26మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )మంగళవారం ఒంగోలు నగరంలో పలు కార్యక్రమాలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలుమాజీశాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు ముందుగా ఉదయం నగరంలోని %మీ% ఫంక్షన్ హాల్ నందు గనిపనేని హరినాథ్ బాబు కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కలిసి పాల్గొనడం జరిగినది,తర్వాత మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నగర పరిధిలోని తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో షేక్ రియాజ్ గారితో కలిసి పాల్గొనడం జరిగినది,అనంతరం సాయంత్రం ఒంగోలు నగరంలోని 49వ డివిజన్ నందు శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో షేక్ రియాజ్ గారితో కలిసి పాల్గొనడం జరిగినది,

4)సాయంత్రం నగరంలోని అద్దంకి బస్టాండ్ నందు ఒంగోలు నగరంలోని ముస్లిం సోదరలు మక్కాయాత్రకు వెళుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన దామచర్ల జనార్దన్ గారు మరియు షేక్ రియాజ్ గారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులపై అవినీతి చర్చకు సిద్ధమా

- హరీష్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** రైతు సమస్యలు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్చించడానికి సిద్ధమా అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకు మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. సమయం, తేదీ, వేదిక ఏదో చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్ లో మంగళవారం ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, శంకర్, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. పంట నష్ట పరిహారం ఇవ్వకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామన్న హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు ఖండించారు. అసలు సినిమా ముందుందని,బీఆర్ఎస్ హాయంలో జరిగిన అవినీతిని బయటపెడతామని, మీ తప్పులన్నీ బయట పెట్టాక తలకాయ ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. హరీష్ రావు సచివాలయాన్ని ముట్టడిస్తామని అంటున్నారని గత పదేళ్లలో రాష్ట్ర ఖజానాను బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారని ఇప్పుడు చేసేదేం లేక సచివాలయం ముట్టడిస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. రాయలసీమకు నీళ్ళు తరలించుకుపోతుంటే గుడ్లు అప్పగించి చూసారని, కొత్త ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేదని పాత ప్రాజెక్ట్ ల నిర్వహణను గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. పది సంవత్సరాల్లో ఎప్పుడైనా పంట నష్టానికి పరిహారం ఇచ్చారా? ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమాను అమలు చేశారా ? అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది కోసమే హరీష్ రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని, అసలు బీఆర్ఎస్ నాయకులకు రైతుల గురించి, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి అన్నది మీరు కాదా? రైతులకు వరి వేయద్దని చెప్పి ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వరి వేసింది ఎవరో అందరికీ తెలిసిందే అన్ని చెప్పారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పంట నష్టంపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, పంట నష్టంపై సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు నివేదిక రాగానే రైతులకు ఎకరానికి రూ. 10 వేల నష్ట పరిహారం చెల్లిస్తామని, వచ్చే వాన కాలం సీజన్ నుంచి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. అన్న దాతల కష్టాలు, కడగండ్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాపమేనని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగలేదని, గత పదేండ్లలో 6, 651 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు మేడి గడ్డ ప్రాజెక్ట్ కుంగుబాటు మీ పాపం కదా?, వర్షం కాలం సీజన్ లో అధికారంలో ఉంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా ? మరి ప్రాజెక్ట్ ల్లో నీళ్లు ఎందుకు నింపలేకపోయారని నిలదీశారు. ప్రతీ నీటిని బొట్టును ఒడిసి పడితామని చెప్పి సకాలంలో ప్రాజెక్ట్ లను పూర్తి చేయలేదన్నారు. కట్టిన ప్రాజెక్ట్ లు కూడా కూలీ పోయే పరిస్థితులు ఉన్నాయని, పాలమూర్ – రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆదర బాదరగా పాలమూర్ – రంగారెడ్డి ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించారని, కానీ ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేకపోయారని, పాలమూర్ – రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఇవాళ దక్షిణ తెలంగాణ ఎడారిగా మారి ఉండేది కాదని, నీటి పారుదల ప్రాజెక్ట్ లే కాదు ఏ ఒక్క హామీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని వివరించారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి చిప్ప చేతికి ఇచ్చి వెళ్ళిపోయారని, అయినా సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ది చెప్పుతారని మంత్రి జూపల్లి అన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఉన్న ఎమ్మెల్యేలు తదితర నాయకులు పాల్గొన్నారు

# కర్ణాటక ఉప ముఖ్యమంత్రి నీ. కలిసిన నరేన్ ట్రస్ట్ చైర్మన్ .చాగండ్ల నరేంద్రనాథ్



**చేగుంట. మార్చ్ 26. సి కే న్యూస్ :**కాంగ్రెస్ పార్టీ తరపున మెదక్ పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ నరేన్ ట్రస్ట్ చైర్మన్ బిసి సామాజిక వర్గానికి చెందిన చాగండ్ల నరేంద్రనాథ్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా సంపూర్ణ సహకారం అందించాలని నరేంద్రనాథ్ కోరగా, ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు ప్రయత్నిస్తానని డీకే శివకుమార్ హామీ ఇచ్చినట్లు నరేంద్రనాథ్ పేర్కొన్నారు. కాగా మెదక్ పార్లమెంట్ స్థానం నుండి మాజీ ఎమ్మెల్యే మైన%శీ%పల్లి హన్మ%శీ%తరావు, నీలం మధు ముదిరాజ్ తదితరులు ప్రయత్నిస్తు%శీ%డగా, డీకే శివకుమార్ ఆశీస్సుల కోసం నరేంద్రనాథ్ ప్రయత్నించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలి.

- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 26:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక దీప్తి కన్వెన్షన్ లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఏర్పాటు చెసిన ప్రజా పాలనకు వంద రోజులు ప్రజా నాయకునికి 100ప్రశ్నలు కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియు జనత టీవీ స్టాక్ రిపోర్టర్ మొహమ్మద్ షానుర్ పాల్గొని మాట్లాడుతూ..ఆలేరు నియోజకవర్గంలోని పలు జర్నలిస్టు సమస్యలను ఎమ్మెల్యే ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు.ముందుగాఆలేరు కేంద్రంలో ప్రెస్ క్లబ్ స్థలాన్ని కేటాయించి తక్షణమే భవనాన్ని నిర్మించాలని తెలిపారు, జర్నలిస్టుకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను సమస్యలు ఉన్నాయాని వాటిని పరిష్కరించాలని కోరారు.జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలని కోరారు.వాటికి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆలేరు నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభిమాని దాసరి లక్ష్మయ్య మృతి

నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం / తల్లాడ మార్చి 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తల్లాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని దాసరి లక్ష్మయ్య(80) మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణరావు ఆయన మృతికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

# అర్చకునిపై దాడిని ఖండిస్తున్నాం

- మళ్ళీఇటువంటివి పునరావృతం అయితే తీవ్రంగా స్పందిస్తాం
- అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డా. లంకా



**26 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**కాకినాడలో పెద్ద శివాలయంలోని ఇద్దరు అర్చకులను వైసీపీ నాయకుడు చేసిన దాష్టీకం ఇది చాలా దారుణమైన సంఘటన అని, ఇది వరకు గుడుల పైన దాడి చేసిన వారు ఇప్పుడు గుడిలో ఉన్న అర్చకుల పై దాడి చేయడం అది కూడా కాలితో తన్ని దవడ మీద కొట్టడం, ఇంత కన్నా దారుణం ఏమైనా ఉందా అని అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డా. లంకా ప్రసన్న కుమార్ శర్మ ఆవేదన వ్యక్తం చేసారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం ఏ నాగరికంలో ఉన్నామో కూడా అర్థం కాని పరిస్థితి ఇది అని, ఏది ఏమైనా దాడి చేసిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అది ఎలా ఉండాలి అంటే తిరిగి వేరొకరి వైపు కన్నెత్తి చూడాలి అన్న భయపడే విధంగా ఉండాలని, దీనికోసం బ్రాహ్మణ జాతి అంతా కలిసి ఎలాంటి కార్యాచరణ చేయడానికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. భక్తుల బాగోగులు భగవంతునికి చేరవేసి వారి సమస్యలు తొలిగిపోవాలని అర్చకులతో పూజలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. అర్చకుల కాళ్ళు మొక్కే సంప్రదాయం హిందువులదని అన్నారు. అర్చకులపై దాడి చేయడం అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ఏమీ లాభం లేదని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దాడిలో గాయపడిన బ్రాహ్మణ అర్చకులకు ప్రకాశం జిల్లా అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం తరపున తమ సంఘీభావాన్ని తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రభుత్వం కానీ పార్టీలో నాయకులు లేక వారి అనుచరులు కానీ అర్చ

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలి....






- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 26:**రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని,పట్టణ గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు.మంగళవారం నాడు ఆమె రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లను, త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షిస్తూ.... వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రతి మండలంలో ఒక కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని,మిగతా కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టెంట్ సౌకర్యం, త్రాగునీరు తదితర సౌకర్యాలు ఉండాలని,ధాన్యం కొనుగోళ్లకు కావలసిన గన్నీ బ్యాగులు,ప్యాడీ క్లీనర్స్, తేమ యంత్రాలు,తూకం యంత్రాలు,తదితర ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా చేపట్టి మిల్లులకు ప్రణాళికాబద్ధంగా ధాన్యం చేరవేసేలా రవాణా వ్యవస్థ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. కొనుగోళ్ల కేంద్రాలకు ఇన్చార్జ్ అధికారుల పర్యవేక్షణతో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘా ఉంచాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే జిల్లాలకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను సకాలంలో సాధించాలని సూచించారు.అనంతరం త్రాగునీటిపై సమీక్షిస్తూ..వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని,క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని,త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు.పనిచేయని బోరు బావులను,చేతి బోర్లను మరమ్మతులతో పునరుద్ధరించాలని,అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు.త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు.క్షేత్రస్థాయిలో మున్సిపల్ ఇంజనీర్లు,ఆర్.డబ్ల్యూ.ఎస్.ఇంజనీర్లు సమన్వయంతో త్రాగునీటి సక్రమ సరఫరా చేయాలని, నీటి లభ్యత,సరఫరాల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని,సమస్యలు ఏర్పడే ప్రాంతాలను గుర్తించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,గ్రామ, మండల స్థాయి అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణతో త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు.జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే వివరిస్తూ... జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, 323 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 720 ఆవాసాలు ఉన్నాయని,అర్బన్, గ్రామాలలో పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని, త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్.అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో పర్యవేక్షిస్తున్నామని, పూర్తి కార్యాచరణ ప్రణాళికతో సమీక్షించుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ డి.ఈ. కరుణాకర్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివుడు13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి...



**సి కే న్యూస్ సంపత్ మార్చ్ 26:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కేంద్రంలో లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా లోని అమరవీరుల స్తూపం వద్ద

శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ ముద్దుబిడ్డ,పీడిత ప్రజల కోసం పోరుబాట చేసిన విప్లవ వీరుడు కోనపురి సాంబశివుడు 13వ వర్ధంతి సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట విరేష్ యాదవ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పుట్టా వీరేష్ యాదవ్ మాట్లాడుతూ సాంబశివుడు పేద ప్రజల కోసం తన జీవితం అంతా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర%శీ% కోసం పోరాడి అమరుడైన గోప్ప వ్యక్తి అని సాంబశివుడు చేసిన త్యాగానీ గుర్తించి అతని కుటుంబాన్ని కి తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన సురేష్ యాదవ్,జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టీ రమేష్ యాదవ్, రేకలా రమేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు మర్రి పాండు యాదవ్, జిల్లా కుర్మ సంఘం నాయకులుర్యాకల శ్రీనివాసు,నరాల రాజు యాదవ్ గుండ బొయిన నర్సింహ,యాదవ్ భువనగిరి మండలం అధ్యక్షుడు చుక్కలు శంకర్ యాదవ్,బాత్క అశోక్, శ్రీరామ్ శరత్ యాదవ్ రసాల లింగస్వామి యాదవ్, మల్లేష్,భుషబోయిన సిద్ధులు నరాల రాజు తో పాటు సాంబశివుడు రాములన్న అభిమానులు పాల్గొనడం జరిగింది.

# పార్టీ కార్యాలయం లో రథసారధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట మార్చ్ 26- సీ కే న్యూస్ :**సిద్దిపేట జిల్లా :దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి రథసారథి సయ్యద్ సల్మాన్ జన్మదిన వేడుకలు నేడు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నంతుల శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి,దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి ఉపాధ్యక్షులు, టౌన్ ప్రెసిడెంట్, మండల



సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియా రికార్డ్స్ పరంపర.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,కొత్తగూడెం ఏరియా 2019-20 ఆర్థిక సంవత్సరంలో నెలకొల్పిన 134.56 లక్షల టన్నుల అత్యధిక ఉత్పత్తి రికార్డును సోమవారం నాటికి 135.16 లక్షల టన్నులు సాధించి సరికొత్త రికార్డును నమోదు చేసుకుంది. ఈ అత్యున్నత రికార్డు ఇటు కొత్తగూడెం చరిత్రలోనే కాకుండా సింగరేణి కంపెనీ చరిత్రలోనే అత్యధిక ఉత్పత్తి చేసిన ఏరియా గా చరిత్ర సృష్టించింది.అటు ఉత్పత్తిలోనే కాకుండా బొగ్గు రవాణాలో కూడా ఈ ఆర్థిక సంవత్సరములో తేదీ.25.03.2024 నాటికే 150.06 లక్షల టన్నులు రవాణా చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇందులో భాగంగా జేవిఆర్ సి.హెచ్.పి కి ఈ ఆర్థిక సంవత్సరమునకు నిర్దేశించిన 100 లక్షల టన్నులు బొగ్గు రవాణాకు గాను సోమవారం నాటికే 100.28 లక్షల టన్నులు అనగా 2494 రేకుల బొగ్గు రవాణా ద్వారా రవాణా చేసి దాని సామర్థ్యాన్ని అధిగమించడం విశేషం.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ మన కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం దిశ నిర్దేశాలతో మరియు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించారు . మరియు ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతి నిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అలాగే ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరం ( 2024-25)కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 157.50 లక్షల టన్నులను కూడా రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని తెలియజేశారు.

## ట్రాక్టర్ ను వెనకనుంచి ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

- ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి
- మృతులు మేళ్లచెరువు మండలం, కందిబండ గ్రామ వాసులుగా గుర్తింపు



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 26: సూర్యాపేట జిల్లా, మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.

ట్రాక్టర్ ను వెనక నుండి ద్విచక్రవాహనం ఢీ కొనగా బండి మీద ప్రయాణిస్తున్న తల్లి, కుమారుడు ఇరువురు మృతి చెందారు మృత దేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

తల్లి రాంబాయమ్మ కుమారుడు-వెంకట నరసయ్య స్వస్థలం మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

## అల్లా చూపిన మార్గం అనుసరణీయం.. ఆచరణీయం - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దామచర్ల

- జనార్దన్ రావు
- ఉమ్రా యాత్రకు బయలుదేరిన ముస్లిం లకు ఆత్మీయ వీడ్కోలు



26మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )అల్లా చూపిన సన్మార్గం సమస్త మానవాళికి అనుసరణీయం.. ఆచరణీయం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఒంగోలు నగరం నుండి పవిత్రమైన ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా కు బయలుదేరుతున్న ముస్లింలను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం దువా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రకు వెళుతున్న వారితో మాట్లాడారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మీ అందరికీ అల్లా ఆశీస్సులు తప్పక లభిస్తాయని అన్నారు. మక్కా.. మదీనా సందర్శించినప్పుడు విశ్వ మానవ శ్రేయస్సు కోసం అల్లాను ప్రార్థించాలని ఆయన కోరారు. జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, యం.డి. సాదిక్ భాయ్, షేక్ అబ్దుల్ రషీద్, కాలేషా బాబు, గోల్డ్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపుర్ నవదుర్గ విగ్రహ ప్రతిష్ట ఆహ్వానం దుబ్బాక శాసనసభ్యులకు




చేగుంట మార్చి 26 (సీ కే న్యూస్) దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోని శ్రీశ్రీ నవదుర్గ నవ దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కు రావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి ఆహ్వాన పత్రిక ను అందచేయడం జరిగింది.

## ఎన్నికల కోసం 1052 ప్రిసైడింగ్ ఆఫీసర్స్ నియామకం..కలెక్టర్

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 26:పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది కోసం మొదటి రాండమైజషన్ ప్రక్రియ ద్వారా 1052 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 1054 మంది ఏపిఓలు, 2165 మంది ఓపిఓలను నియమించడం జరిగిందని మంగళవారం కలెక్టర్ హనుమంతు తెలిపారు.కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్,జిల్లా విద్యాశాఖ అధికారి కే. నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.



## ధర్మబిక్షం జీవితం ఆదర్శప్రాయం...

- రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

సి కే న్యూస్ (సంపత్)మార్చ్ 26:మోట కొండూరు మండల కేంద్రం లో గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెడ్డి గట్టు శేషయ్య నగరిలో మంగళవారం బొమ్మగాని ధర్మ బిక్షం 13వ వర్ధంతిని నిర్వహించడ%శీ% జరిగింది. ఈ సమావేశం కు అధ్యక్షులుగా గౌడ సంఘం కుల పెద్దమనిషి గడ్డం అంజయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బొలగాని సత్యనారాయణ హాజరై ధర్మ బిక్షం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు ధర్మ భిక్షం గురించి మాట్లాడుతూ నిజాం నవాబు రాక్షస పాలన రజాకార్ల ఆగడాలు భూస్వాములు జమీందారుల పెత్తనం పడక విప్పి ముసలి కొడుతున్నటువంటి రోజుల్లో ధర్మ బిక్షం పేద గీత కార్మిక కుటుంబాలలో జన్మించాడు ఆయన భావాలు వికసించాయి సమాజం గురించి సకల ప్రజానీకం జీవనం స్థితిగతుల గురించి చదువు గురించి స్వాతంత్రాల గురించి ఆలోచించినట్టు వంటివి వ్యక్తిత్వాన్ని సొంతం చేసుకున్నాడు.కల్లుగీత కుటుంబంలో పుట్టినప్పటికీ సమాజపు నుదుటి మీద కొత్త రాత రాయాలని కొత్త గీత గీయాలి ప్రఖ్యాత విజ్ఞాన శాస్త్రవేత్త ప్రపంచ శాంతి ఉద్యమకారుడు ఐన్స్టీన్ చెప్పినట్లు మన ఆలోచనలు బట్టే మనం సృష్టించుకునే సమాజం ఉంటూ నన్నారు మాటకు నిలువెత్తు రూపం ధర్మ బిక్షం ఆయన జీవితాన్ని చూసినప్పుడు అర్థమవుతుంది నిజం పాలన గురించి రజాకాలరు రావడానికి స్పష్టమైన ఆలోచనలు ఆయనకున్నవి ప్రజల సమస్యలకు పరిష్కారం మార్గాలుగా శాస్త్రీయమైనట్టు వంటి ఆలోచన కార్యచరణ నిర్మాణాత్మకమైన కార్యాచరణ అంకుటిత దీక్ష దక్షితలు కలిగి ప్రజాక్షేత్రంలో పోరాటాలు



నిర్వహిస్తే ఎటువంటి దుర్మార్గపు రాచరిక వ్యవస్థ అయినా ప్రజా పోరాటాలకు నేల కూలటం ఖాయమని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన ధర్మ భిక్షం తాటి ఈత వన%శీ% అంటే మరి మక్కువ ఆయన అనుకున్నా ఎందుకంటే ఈ వన%శీ% లక్షలాది కల్లుగీత కార్మిక కుటుంబాలకు జీవనాన్ని ఇస్తుంది జనుల కార్మికుల ఆకలి దప్పికలను తీరుస్తుంది అంతేకాదు ఇండ్లు లేని పేద ప్రజలకు తాటి కమ్మలు ఇంటికి పై కప్పు దూలాలుగా వంట కట్టలుగా ఉపయోగపడతాయి సంఘాలు కాకుండా వృత్తి సంఘాలను ఏర్పాటు చేయాలని 70 ఏళ్ల క్రితం ఆలోచించాడు కార్మికుల తల రాతలు మార్చాడు దొరలకు ఊడిగం చేసే బతుకులను విముక్తి చేయించాడు కల్లుగీతా సొసైటీలను సాధించి గీతా కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాడు వన పెంపకానికి 5 ఎకరాల జీవోలు సాధించి గ్రామ గ్రామాన తాటి ఈత వనము పెంచడం ద్వారా వనం గ్యారంటీ ఉపాధి గ్యారెంటీకి పునాదులు వేశాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గీతా పనివార సంఘం నాయకులు గధగాని మాణిక్యం, లోడ యాదగిరి, తండా రాములు, బొలగాని లక్ష్మీనారాయణ, గాజుల స్వామి, గాదగాని నర్సింలు, వంగల స్వామి, గాజుల వెంకటేష్, తండా మల్లేష్ ,వంగాల మల్లేష్, గడ్డం రమేష్, బోలగాని మోహన్, వంగాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలైన రామాపురం, కటారివారి పాలెం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



- స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్
- గ్రామాలలోని ప్రజలతో పీస్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ
- ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం
- ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రజలకు రక్షణగా పోలీస్ శాఖ నిత్యం అప్రమత్తంగా ఉంటుంది
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

సి కె న్యూస్ చీరాల ప్రతినిధి:ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తెలిపారు. మార్చి 26 మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీసులు సంయుక్తంగా బాపట్ల జిల్లా చీరాల రూరల్ సర్కిల్ పరిధిలోని రామాపురం, కటారివారిపాలెం గ్రామాలలో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు స్వయంగా పాల్గొని ఈ కవాతు నిర్వహించారు. అనంతరం రెండు గ్రామాలలోని ప్రజలతో పీస్ మీటింగ్ నిర్వహించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరగాలనే ఉద్దేశంతో రామాపురం, కటారివారిపాలెం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లాలోని పోలీసులు సంయుక్తంగా కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే వరకు కేంద్ర బలగాలు జిల్లాలోనే ఉంటాయన్నారు. ఏదైనా గ్రామంలో గాని, ప్రదేశంలో గానీ గొడవలు, శాంతి భద్రత సమస్యలు తలెత్తినప్పుడు ఆ ప్రదేశాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి పోలీస్ శాఖతో పాటు కేంద్ర సాయుధ బలగాలు కూడా విధులు నిర్వహిస్తాయన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందో (లేదా) గతంలో ఏవైనా గొడవలు జరిగి ఉంటే అటువంటి గ్రామాలలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఆ క్రమంలోనే రామాపురం, కటారివారి పాలెం గ్రామాలలో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామాలలో గత సంవత్సరం గొడవలు జరిగాయని, వాటిపై కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను అరెస్టు కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జరిగిన గొడవలను మనసులో పెట్టుకొని మరల ఎవరైనా గొడవలకి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి చర్యలు జరగకూడదని ముందస్తుగా హెచ్చరిస్తున్నామన్నారు. రానున్న రోజులలో ఎవరు కూడా గొడవలు పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐ పి ఎస్. తో పాటు బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బ్రిజ్ కిషోర్ నేగి , చీరాల డిఎస్పి బి. ప్రసాద్ రావు , బిఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, అధికారులు రామాపురం, కటారివారిపాలెం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 26,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో యేసయ్య ఆశీర్వాద ప్రార్థన మందిరము నందు సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ చిట్టి బాబు,కరుణశ్రీ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

ఈ కార్యక్రమంలో దైవజ్ఞులు జోషఫ్ బీలపాటి సంపత్ కుమార్ గ్రామస్తులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## భద్రాద్రి ఆలయ ఆఫీసులో మృతదేహం కలకలం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 26, భద్రాద్రి ఆలయ ఆఫీసులో మృతదేహం కలకలం సృష్టించింది. రామాలయం సీఆర్వో కార్యాలయం పైఅంతస్తులోని బాత్రూంలో ఆఫీస్ సిబ్బంది మృతదేహాన్ని మంగళవారం ఉదయం గుర్తించారు. మృతుడు ఖమ్మంకి చెందిన జాఫర్గా గుర్తించారు. ఆయన రామాలయం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న వసతి భవనాల్లో టైల్స్ పనికి వచ్చినట్టు చెబుతున్నారు. కార్యాలయ సిబ్బంది ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు




సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)

- విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు మొబైల్ పెట్రోలింగ్ బృందాలతో నిరంతరం పెట్రోలింగ్
- పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు
- మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు పాల్పడినా వారికి ఎవరైనా సహకరించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికలు

మార్చి 18 నుంచి 30 వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న 170 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# బీజేపీది బలమా, బలహీనతా?

'నీ రాజకీయ సిద్ధాంతం స్వప్రయోజనాలకు అనుగుణంగా, ఆచరణీయ దృక్పథంతో ఉండాలి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని. శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయి అన్న వైఖరితోనే ఏ నిర్ణయమైనా తీసుకోవాలి. రాజకీయ అధికారం లేకపోతే నీకే శక్తీ లేనట్లే' అని ప్రముఖ అమెరికన్ రాజనీతిజ్ఞుడు విలియం క్లే తన దేశంలో రాజకీయ పార్టీలకు, నాయకులకు ఇచ్చిన సలహా ప్రపంచంలో ఏ దేశంలో నాయకుడికైనా వర్తిస్తుంది. భారత రాజకీయాల్లో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ ఎంత బలమైన పార్టీ అయినప్పటికీ 370 సీట్లు గెలవాలంటూ ఒక లక్ష్యం అంటూ విధించుకున్న తర్వాత ఆ లక్ష్యం కోసం ఇవాళ దేశంలో వివిధ ప్రాంతీయ పార్టీలతో సీట్ల సర్దుబాటు కోసం చేస్తున్న ప్రయత్నాలను చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. అన్ని చోట్లా అత్యధిక లోక్‌సభ సీట్లు కావాలని ఆశిస్తోంది. గుర్రం కంటే ముందు నాడా కొనుక్కుంటున్నట్లు కనపడుతోంది బీజేపీ వారి పరిస్థితి. ఇది బలమా, బలహీనతా?

గత వారమంతా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా పలు ప్రాంతీయ పార్టీల అధినేతలతో చర్చలు జరిపారు. శివసేన చీలిక వర్గం నాయకుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ చీలికవర్గం నేత, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌లతో సుదీర్ఘ చర్చలు జరిపినా వారి మధ్య సీట్ల ఒప్పందం ఒక కొలిక్కి రాలేకపోయింది. ఒడిషా బీజేపీ నేతలు ధర్మేంద్రప్రధాన్, మన్మోహన్‌సింగ్ సహాయ్, జ్యుయల్ ఓరంలతో చర్చలు జరుపుతూనే బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్‌కు అనేక సందేశాలు పంపారు. కాని అక్కడ కూడా సీట్ల సర్దుబాటు అంత సులభంగా జరిగేలా కనపడడం లేదు. నిజానికి ఒడిషాలో బిజూ జనతాదళ్ 11 సంవత్సరాల పాటు ఎన్డీఏతో స్నేహం చేసిన తర్వాత 2009లో తెగతెంపులు చేసుకుంది. అప్పుడు కూడా అందుకు ప్రధాన కారణం సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం లేకపోవడమే. మళ్లీ ఇప్పుడు 15 సంవత్సరాల తర్వాత బీజేడీకి స్నేహ హస్తం చాస్తున్న బీజేపీ మళ్లీ అత్యధిక సీట్లను కోరుకుంటోంది. 'బీజేపీకి ఎక్కువ సీట్లు ఇవ్వడాన్ని మా కేడర్ వ్యతిరేకిస్తున్నారు' అని బీజేడీ నేత ఒకరు చెప్పారు. మహారాష్ట్రలో రాజకీయ నేతల చంక్రమణాలు, చీలికలు అక్కడి ప్రజలకు కొత్తవి కావు. దేశంలో అత్యంత సీనియర్ నాయకుడైన శరద్ పవార్ ఎమర్జెన్సీ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వసంతదాదా పాటిల్‌పై తిరుగుబాటు చేసి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (సోషలిస్టు) అనే పార్టీ స్థాపించారు. జనతా పార్టీ, పీజంట్స్ వర్కర్స్ పార్టీతో కలిసి పీడీఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందే కాంగ్రెస్ అక్కడ రెండు ముక్కలైంది. మహారాష్ట్ర రాజకీయాల్లో శివసేన బలీయమైన శక్తిగా మారుతుండడంతో ఆ పార్టీని అడ్డుకోవడానికి మళ్లీ 1987లో కాంగ్రెస్ శరద్ పవార్‌ను తమ పార్టీలోకి ఆహ్వానించింది. కాంగ్రెస్ ఆయనను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసింది. 1999లో సోనియాగాంధీపై విదేశీ ముద్ర వేసి తిరుగుబాటు చేసి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన పవార్ 2004 లోక్‌సభ ఎన్నికల్లో అదే సోనియా నాయకత్వంలోని యూపీఏలో తన పార్టీని మిత్రపక్షంగా మార్చారు. ఏ శివసేననైతే కాంగ్రెస్ నేతలు, పవార్ వ్యతిరేకించారో ఆ శివసేనతోనే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పరిచారు. తర్వాత శివసేన, ఎన్సీపీని కూడా బీజేపీ చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడా చీలిన పార్టీల నుంచే బీజేపీ అత్యధిక సీట్లను ఆశిస్తోంది. రాజకీయ పార్టీలు శిబిరాలు మార్చడం దేశంలో కొత్త కాదు. ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా జనతా పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన చరణ్ సింగ్ తర్వాత అదే ఇందిర మద్దతుతో ప్రధానమంత్రి అయ్యారు. యూపీలో బీఎస్పీ, ఎస్పీ పలుసార్లు కలిసి, విడిపోయాయి. డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలు రెండింటికీ కాంగ్రెస్, బీజేపీలతో కలిసి పనిచేసిన చరిత్ర ఉన్నది. కర్ణాటకలో జనతాదళ్(ఎస్) కూడా అదే దారిలో నడిచింది. మోదీని రాష్ట్రంలోనే అడుగుపెట్టనీయబోనని ఒకప్పుడు ప్రకటించిన నితీశ్ కుమార్ బీజేపీతోనే చేతులు కలిపి రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. జమ్మూకశ్మీర్‌లో పీపుల్స్ డెమాక్రటిక్ పార్టీతో కలిసి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రాంతీయ పార్టీలు దేశంలో బలమైన జాతీయ పార్టీతో సంబంధాలు ఏర్పర్చుకోవాలనుకోవడం, తమ రాజకీయ, రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనుకోవడం కొత్త కాదు. కాని ప్రాంతీయ పార్టీలకు జాతీయ పార్టీ అవసరం ఎంత మేరకు ఉన్నదో, జాతీయ పార్టీలకు ప్రాంతీయ పార్టీల అవసరం అంతే ఉన్నదన్న విషయం విస్పష్టం. ఇవాళ కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ వివిధ ప్రాంతీయ పార్టీలతో పొత్తు ఏర్పర్చుకుని అత్యధిక లోక్‌సభ సీట్లు సాధించాలని అనుకుంటున్నాయి. కాని ఈ రెండు పార్టీల్లో ప్రాంతీయ పార్టీలపై కొంత ఎక్కువ ఒత్తిడి చేసే శక్తి బీజేపీకే ఉన్నదనడం వాస్తవం. బీజేపీ కేంద్రంలో పదేళ్లలో అపారమైన అధికారాన్ని, సంపదను సమకూర్చుకోవడమే కాక వ్యవస్థలపై పట్టు సంపాదించుకోవడం కూడా అందుకు ప్రధాన కారణం. అందుకే కొన్ని ప్రాంతీయ పార్టీలను బీజేపీ రాక్షస వివాహం చేసుకోగలుగుతోంది. కాంగ్రెస్ కేంద్రంలో దాదాపు పది సంవత్సరాలుగా అధికారంలో లేనందువల్ల, అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయినందువల్ల మిత్రపక్షాలు చెప్పినట్లు ఆ పార్టీ వినవలసి వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పేలవమైన పనితీరు ప్రదర్శించినందువల్ల ఎక్కడా పొత్తులపై స్వంతంగా షరతులు విధించలేని పరిస్థితుల్లో ఉన్నది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చినన్ని సీట్లు తీసుకోవల్సి రావడమే కాదు, గుజరాత్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ పోటీ చేసిన బరూచ్ స్థానంతో పాటు రెండు లోక్‌సభ సీట్లను ఆప్‌కు కేటాయించవలసిన అగత్యం కాంగ్రెస్‌కు ఏర్పడింది. మహారాష్ట్రలో రెండో స్థానంలో పోటీ చేసే పరిస్థితి ఉండగా, బెంగాల్‌లో తృణమూల్‌కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆడిందే ఆటగా వ్యవహరిస్తున్నారు. లోక్‌సభ సీట్ల ఒప్పందం పేరుతో జార?ండ్‌లో కాంగ్రెస్ నుంచి జేఎంఎం రాజ్యసభ సీటును సాధించుకోగలిగింది. అయితే కేంద్రంలో పదేళ్లుగా అపరిమిత అధికారం చలాయిస్తూ, తన ఆకర్షణకు తిరుగులేదని మోదీ భావిస్తున్నప్పటికీ, గతంలో ఏ పార్టీ హయాంలో జరగనంత అభివృద్ధి తానే చేశానని చెప్పుకుంటున్నప్పటికీ, రామమందిర నిర్మాణం, జాతీయ వాదం మొదలైన వాటి వల్ల ప్రజలు తమవైపే ఉన్నారని అనుకుంటున్నప్పటికీ బీజేపీకి ఇవాళ దేశంలో స్వంతంగా మొత్తం 543 లోక్‌సభ సీట్లలో పోటీ చేయదగ్గ శక్తి లేదనే చెప్పాలి. గడచిన రెండు ఎన్నికల్లోనూ దాదాపు వందకు పైగా సీట్లలో ఆ పార్టీ పోటీయే చేయలేదు. గత మూడు లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఖచ్చితంగా గెలిచిన సీట్లు 95 మాత్రమే. వీటితో పాటు దాదాపు 262 సీట్లు తమకు సురక్షితంగా ఉన్నాయని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందువల్ల ఈ సారి సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లలో పోటీ చేసి 50 శాతం పైగా ఓట్లను సాధించడం, సాధ్యమైనన్ని మిత్రపక్షాలను ఏర్పర్చుకోవడం, ముఖ్యంగా తెలుగుదేశం, బీజేడీ వంటి పాత ఎన్డీఏ మిత్రపక్షాలను మళ్లీ కలుపుకోవడం చేయాలని బీజేపీ భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే బీజేపీకి ఇవాళ ప్రాంతీయ పార్టీల అవసరం ప్రబలంగా కనపడుతోంది. లేకపోతే బీహార్‌లో నితీశ్ కుమార్‌ను ఇండియా కూటమి నుంచి చీల్చాల్సిన అవసరం మోదీకి ఏర్పడేది కాదు. నితీశ్ కుమార్ తమను తిట్టిన తిట్లన్నీ బీజేపీ మరిచిపోవాల్సి వస్తోంది. అంతేకాదు, తమ ఎజెండాకు భిన్నంగా కులజనగణనను జరిపిన జేడీ(యు)ను సమర్థించాల్సి వస్తోంది. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యు)తో పాటు చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జేపీ, పశుపతి పరాస్‌కు చెందిన ఎల్‌జేపీ (రాష్ట్రీయ), ఉపేంద్ర కుషవాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా, జితన్‌రాం మాంఝీ నేతృత్వంలోని హిందూస్తాన్ అవామీ మోర్చా కూడా ఆ పార్టీకి అవసరం. ఉత్తరప్రదేశ్‌లో కూడా అప్నాదళ్ (సోనేలాల్), రాష్ట్రీయ లోక్‌దళ్, నిషాద్ పార్టీ, రాజ్‌భర్ నేతృత్వంలోని సుహుల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీలను విస్మరించదగిన స్థితిలో ఆ పార్టీ లేదు. అసోంలో అసోం గణపరిషద్, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్, జార?ండ్‌లో ఆల్ ఇండియా జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్‌తో బీజేపీకి చేతులు కలపక తప్పడం లేదు. ఏదో రకంగా తమతో 38 – 40 పార్టీలు ఉన్నాయని చెప్పుకునేందుకు బీజేపీ తంటాలు పడుతోంది. ఇవాళ దేశంలో బీజేపీ కానీ, కాంగ్రెస్ కానీ విస్మరిస్తున్న పార్టీలు రెండే ఉన్నాయి. అవి వైసీపీ, బీఆర్‌ఎస్ మాత్రమే.ప్రాంతీయ పార్టీలన్నిటిలో తెలుగుదేశం పార్టీయే ప్రాప్తకాలజ్ఞతతో వ్యవహరించిందనే చెప్పాలి. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో బీజేపీకి ఒక శాతం ఓట్లు మాత్రమే వచ్చినప్పటికీ ఆ పార్టీకి ఆరు లోక్‌సభ సీట్లు కేటాయించడం చాలా ఎక్కువ అని ఆ పార్టీ నేతలు పలువురు చెబుతూనే ఉన్నారు. ఈ విషయం చంద్రబాబునాయుడుకు కూడా తెలియనిది కాదు. కాని ఎన్నికల నిర్వహణ విషయంలోనూ, ఎన్నికల తర్వాత సహకారం విషయంలోనూ, అభివృద్ధి విషయంలో తనకున్న పేరును విభజిత ఏపీలో కూడా సార్థకం చేసుకోవడం కోసం ఆయన బీజేపీకి స్నేహహస్తం చాచారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల నేతలందరూ తీవ్ర అంతర్మథనంతో ఉన్నారంటే మోదీ ప్రత్యామ్నాయ రాజకీయాలు ఎంత బలహీనంగా ఉన్నాయో అర్థమవుతోంది.

# కొబ్బరి నీళ్లు ఈ సమయంలో తాగితే మంచిదట!

## అద్భుతమైన ఆరోగ్యకర పానీయంగా కొబ్బరి నీళ్లకు గుర్తింపు
## ఎండాకాలంలో చాలా మందికి ఇదే ఫేవరెట్ డ్రింక్
## డీహైడ్రేషన్ కు సహజ ఔషధం
## ఉదయాన్నే కొబ్బరినీళ్లు తాగడం మంచిదంటున్న నిపుణులు

కొబ్బరి నీళ్లు ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. ఇది అందరూ అంగీకరించే విషయం. ప్రకృతి సిద్ధంగా లభించే కొబ్బరి నీళ్లలో ఎన్నో పోషకాలు ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణం కొబ్బరి నీళ్లకు ఉంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్షతగాత్రులకు కొబ్బరినీళ్లనే సెలైన్ లా వాడారట. కొబ్బరినీళ్లను చలవ చేసే డ్రింక్ గా భావిస్తారు. ఎండా కాలంలో చాలామంది ఫేవరెట్ డ్రింక్ ఇదే. శరీరం చెమట రూపంలో కోల్పోయిన నీటిని ఇది భర్తీ చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది.

కొబ్బరినీళ్లను తాగితే... చర్మం యొక్క తేమ నియంత్రణలో ఉండడమే కాకుండా, బ్యాక్టీరియా సంబంధ ఇన్ఫెక్షన్లపై పోరాడే శక్తి చర్మానికి లభిస్తుంది. అంతేకాదు, బరువు తగ్గడంలోనూ కొబ్బరినీళ్లు ఎంతో సాయపడతాయట. ఒక కప్పు కొబ్బరి నీళ్లలో 45 కేలరీలు మాత్రమే ఉంటాయని, వెయిట్ లాస్ కోరుకునేవారికి ఇది మంచి పానీయం అని నిపుణులు వెల్లడించారు.

అయితే, ఉదయం 10 గంటల సమయంలో కొబ్బరినీళ్లను సేవించడం ఆరోగ్యరీత్యా మంచిదంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఓ పోస్టు వైరల్ అవుతోంది. దీనిపై ప్రముఖ ఆరోగ్య నిపుణులు స్పందించారు.

నోయిడాలోని శారదా ఆసుపత్రికి చెందిన డాక్టర్ శ్రేయ్ శ్రీవాస్తవ్ ఏమన్నారంటే... "కొబ్బరినీళ్లను సాయంత్రం తాగడం కంటే పొద్దునే తాగడం మంచిది. అయితే మితంగానే తాగాలి. కొబ్బరి నీరు రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, శరీర జీవక్రియలకు అవసరమైన ఉత్తేజాన్ని అందిస్తుంది" అని వెల్లడించారు. అయితే, రక్తంలో అధిక మోతాదులో పొటాషియం నిల్వలు ఉన్నవారు కొబ్బరి నీళ్లకు దూరంగా ఉండడమే మంచిదని సూచించారు. కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడేవారు, హృదయ స్పందన సమస్యలు ఎదుర్కొంటున్న వారు కొబ్బరి నీరు తాగరాదని డాక్టర్ శ్రీవాస్తవ్ స్పష్టం చేశారు.




మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ చౌదరి స్పందిస్తూ... ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి రోజూ కొబ్బరి నీళ్లు తాగాల్సిన అవసరం లేదని తెలిపారు.

# ఉపవాసాలు చేస్తున్నారా.. అయితే మీరు పాటించాల్సినవి ఇవే...

అటు శరీరాన్ని.. ఇటు ఆత్మనూ పరిశుద్ధం చేసే విశేష ప్రక్రియే ఉపవాసం. ఉపవాసం అంటే పరమాత్మ ధ్యాసలో ఉండడంతప్ప బలవంతాన అన్న పానీయాలకు దూరంగా గడపడం కాదు. అన్ని మతాల్లోనూ ఉపవాస సంప్రదాయం కనిపిస్తుంది. అయితే ఒక్కో తరహాగా.. ఒక్కో ప్రాంతంలో అనేక పద్ధ తులు కనిపిస్తాయి. పద్ధతి ఏదైనా సరే మనసుపెట్టి ఏకాగ్రతతో చేయగలిగితే ఉపవాస ఫలితాలు అందుకోవచ్చని ఇటు వైద్య నిపుణులు, అటు ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.

కార్తీకమాసం , ధనుర్మాసాల్లో వివిధ రకాల ఉపవాసాలతో కాలం . గడిపేస్తుంటారు. కొన్నిసార్లు ఉపవాసం మంచిదే. కారీ మంచినీళ్ళు కూడా తీసుకోకుండా కడుపుమాడ్చుకుని చేసే ఉపవాసం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఉపవాస సమయంలో కొన్ని కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అంటున్నారు వైద్యులు.



### ఇలాంటివారు చెయ్యొద్దు

ఆరోగ్యం సహకరిస్తే తప్ప ఉపవాసం చేయ కూడదు. అనారోగ్యంగా ఉన్నవారు ఉపవాసం చేయడం వల్ల లేనిపోని సమస్యలను కొనితెచ్చుకునే ప్రమాదం కూడా ఉంది. కొందరు అదే పనిగా వారంలో మూడు నాలుగు రోజులు ఉప వాసాలు చేస్తారు. నెలకు ఒకసారి ఉపవాసం చేయడంవల్ల ప్రయోజనం ఉంటుంది. కాని అదేపనిగా ఉపవాసాలతో పొట్ట మాడ్చుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుంది.

డయాబెటిస్ పేషెంట్స్, గర్భవతులు, ఏవైనాదీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడేవాడేవారు ఉపవాసం చేయకూడదు

ఉపవాసం సరిగ్గా చేయకపోతే శరీరం – లోని కొవ్వు అంటే కండరాలు ఎక్కువగా కరిగి పోతాయి. మహిళలు ట్రైస్ పీరియడ్ గడిచిన వారం తర్వాత మాత్రమే ఉపవాసం చేయాలి. ఆ సమయంలో ఉపవాసాలు చేయడంవల్ల శక్తి క్షీణించి త్వరగా అలిసిపోయే ప్రమాదం ఉంది.

### ఉపవాసం వల్ల ప్రయోజనాలు

సరైన పద్ధతిలో ఉపవాసం చేస్తే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఉసవాసం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు పోతాయి. క్లెన్సింగ్ జరుగుతుంది. శరీరానికి శక్తి అందుతుంది. రోగనిరోధక వ్యవస్థ మరింత శక్తిమంతం అవుతుంది. శరీర విధుల నిర్వహణలో సమతుల్యత వస్తుంది. రక్తపీడనం త్వరగా తగ్గిపోతుంది. ఇది హైబీపీ ఉన్నవారికి మంచిదే కాని... లోబీపీ ఉన్నవారికి మాత్రం సమస్యలు వస్తాయి. ఉపవాసంవల్ల జీర్ణవ్యవస్థకు తగిన విశ్రాంతి దొరికి దాని పనితీరు మెరుగుపడు తుంది. ఇంద్రియాలను, మనసును అదుపులో పెట్టుకోవచ్చు. అదనపు కేలరీల బెడద లేనందున ఊబకాయం వంటి సమస్యలు త్వరగా రావు..

### ఉపవాసం చేసేవారికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి

సాధ్యమైనంత వరకూ ఉపవాస సమ యంలో పనిభారం లేకుండా చూసుకోవడం మంచిది. చాలామంది మహిళలు తినాలనే ధ్యాసనుంచి దృష్టి మరల్చుకునేందుకు ఇంటి పనుల్లో నిమగ్నమవుతారు. అలా కాకుండా కొంచెం కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకోవాలి. మంద్రమైన సంగీతం వింటూ ఉండాలి. ధ్యానం చేయడం మంచిది..ఉపవాసం చేసిన మర్నాడు ఆకలిగా ఉందని అతిగా తినేయకూడదు. ముందుగా ద్రవాహారం తీసుకోవాలి. ఆ తర్వాత ఘనాహారం తీసుకుంటే మంచిది. ఎక్కువ మసాలాలు కాకుండా తేలికపాటి సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాలి. అన్నం కూరలతో పాటు, సగ్గుబియ్యం జావ, పండ్లముక్కలు తినాలి.

### ఉపవాసం కఠినంగా వద్దు

శరీరానికి ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవ ణాలు పోషకాలు అవసరమవుతాయి. ఇవన్నీ కొవ్వులో నిల్వ ఉండవు, వీటిని ఆహారంలో తీసు కోకపోతే శరీరానికి ఏవిధంగానూ అందవు. రక్తంలో ఎమినోయాసిడ్స్ లేకపోయినట్లయితే జీవక్రియ ప్రభావం కండరాలపై పడుతుంది. ఎప్పుడు పడితే అప్పుడు ఉపవాసాలు చేస్తుంటే. హార్మోన్లు ప్రభావితం అవుతాయి..అసలు ఏమీ తీసుకోకుండా చేసే కఠిన ఉప వాసాల వల్ల తలనొప్పి, డీహైడ్రేషన్ వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. జుట్టు పల్చబడి పోతుంది. ఆహారాల లోపాలకు సంబంధించిన ఇతర సమస్యలు తలెత్తుతాయి. అందుకే కఠి నంగా, చాదస్తంగా కాకుండా పోషకాహారం లభించే డ్రైఫ్రూట్స్, పండ్లు, తగినంత నీరు తీసు కుంటూ, పండ్లరసాలను తాగుతూ ఉపవాసం పాటించాలి.

# ఆయన జైల్లో ఉండటం వల్ల కట్టప్ప మారాడు!



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తెలుగు సినిమా స్థాయిని బాహుబలి తో అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లాడు. ఆ సినిమాలోని ప్రతి ఒక్క పాత్ర ప్రేక్షకులను అలరించింది. అయితే ఎక్కువ మంది గుర్తుంచుకునే పాత్రగా మాత్రం కట్టప్ప నిలిచింది అనడంలో సందేహం లేదు. ప్రధాని నోటి నుంచి కూడా కట్టప్ప పేరు వచ్చింది అంటే ఏ స్థాయిలో ఆ పాత్ర విజయాన్ని సొంతం చేసుకుందో అర్థం చేసుకోవచ్చు. అలాంటి కట్టప్ప పాత్రను తమిళ నటుడు సత్యరాజ్ పోషించిన విషయం తెల్సిందే. ఆ వేషధారణ మరియు బాడీ లాంగ్వేజ్ అన్ని విషయాల్లో కూడా కట్టప్ప కు సత్యరాజ్ పూర్తి న్యాయం చేశాడు. %ూశ్రీంశీ =ఝుం% – 'నేను దొంగను కాదు.. ఆయన వల్ల ఎక్కువ నష్టపోయింది నేనే' బాహుబలి ప్రీ ప్రొడక్షన్ సమయంలో కట్టప్ప పాత్రకు గాను మొదట సంజయ్ దత్ అనుకున్నారట. కానీ ఆయన ఆ సమయంలో జైల్లో ఉండటం, వెంటనే బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడం వల్ల మరో ఆప్షన్ గా సత్య రాజ్ ను ఎంపిక చేశామని తాజాగా ఒక ఇంటర్వ్యూలో జక్కన్న తండ్రి, రచయిత విజయేంద్ర ప్రసాద్ చెప్పుకొచ్చారు. కట్టప్ప పాత్రకు మాత్రమే కాకుండా రాజమాత శివగామి పాత్రకు కూడా మొదట రమ్యకృష్ణ ను కాకుండా శ్రీదేవి ని అనుకున్నారట. అయితే ఆమె నో చెప్పడంతో రమ్యకృష్ణ వద్దకు ఆ పాత్ర వచ్చిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. మొత్తానికి బాహుబలి తో సత్యరాజ్ కి సెకండ్ ఇన్నింగ్స్ మొదలు అయినట్లు అయ్యింది. రమ్యకృష్ణ కూడా బాహుబలి తర్వాత చాలా బిజీ అయ్యారు.



**మృణాల్ ఠాకూర్ అద్భుతమైన ఎత్నిక్ లుక్‌తో తల తిప్పాడు**



**సొగసైన స్లీవ్‌లెస్ ఎన్‌సెంబుల్‌లో జాన్వీ కపూర్ యొక్క ఆకర్షణ**

## స్రవంతి.. మళ్ళీ బ్లాస్ట్ అయ్యేలా గ్లామర్ షో



స్రవంతి చొక్కారపు.. ఈ అందం బిగ్ బాస్ షోకు వెళ్లే ముందు వరకు ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ హౌస్ లోకి వెళ్లిన తర్వాత ఒక్కసారిగా పాపులర్ అయింది. తన గేమ్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. షోలో తనకు పెళ్లి అయిందని చెప్పి అందరికీ షాక్ ఇచ్చింది. ఆటతో ఫిదా చేసిన స్రవంతి.. టాప్-5 వరకు ఉండలేకపోయింది. కానీ హౌస్ లో ఉన్నప్పుడు మాత్రం స్ట్రాటజీతో పాటు గ్లామర్ తో అట్రాక్ట్ చేసింది.

ఇక బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత స్రవంతికి క్రేజ్ భారీగా పెరిగిపోయింది. సోషల్ మీడియాలో కూడా ఫ్యాన్ ఫాలోయింగ్ ఓ రేంజ్ లో పెరిగింది. స్రవంతి కూడా తన ఫ్యాన్స్ ను ఆకట్టుకునే పనిలో పడింది. పెళ్లైనా కూడా ఏమాత్రం తరగని అందంతో ప్రేక్షకులను కవ్విస్తోంది. అందాలు ఆరబోస్తూ వావ్ అనిపిస్తోంది. ట్రెండీ ఔట్ ఫిట్స్ తోపాటు శారీల్లో ఫొటోలు దిగి పోస్ట్ చేస్తోంది. నెట్టింట హీట్ పుట్టిస్తుంటోంది.

తాజాగా స్రవంతి కొత్త ఫొటో షూట్ ను షేర్ చేసింది. గ్రే కలర్ లాంగ్ ఫ్రాక్ లో దిగిన చిత్రాలను పంచుకుంది. నడుముకు రెడ్ బెల్ట్ తో అట్రాక్టివ్ గా కనిపిస్తోంది. ఎప్పటి లానే తన నవ్వుతో ఫిదా చేస్తోంది. చెవులకు పెట్టుకున్న పెద్ద ఇయర్ రింగ్స్.. ఆమె అందాన్ని మరింత పెంచాయి. దీంతో స్రవంతి లేటెస్ట్ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. స్రవంతి గ్లామర్ కు ఫిదా అయిన నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. లవ్లీ బ్యూటీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. మీ నవ్వుకు ఫిదా అంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు ఇండస్ట్రీలో యాంకర్ గా సత్తా చాటుతోంది. సినిమాల ప్రీ రిలీజ్ ఈవెంట్స్ కు యాంకర్ గా చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. అందుకోసం ఎప్పటికప్పుడు అట్రాక్టివ్ గా రెడీ అవుతోంది. అల్లు అర్జున్- సుకుమార్ కాంబోలో వచ్చి బ్లాక్ బస్టర్ అయిన పుష్ప మూవీ ఇంటర్వ్యూతోనే ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది స్రవంతి. ఆ ఇంటర్వ్యూలో రాయలసీమ యాసలో మాట్లాడుతూ అందరినీ తెగ ఆకట్టుకుంది. అలా సూపర్ క్రేజ్ సంపాదించుకుని బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టే ఛాన్స్ కొట్టేసింది. ఇప్పుడు ఈమెకు సినిమా ఆఫర్స్ కూడా వస్తున్నాయని టాక్. మరి చూడాలి ఈమె కెరీర్ ఎలా ఉండనుందో.